సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

లింగాలఘనపురం, సెప్టెంబర్ 13: సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాద ముందని, అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్(ఎల్‌బీ) పింకేశ్‌కుమార్ అధికారులకు సూచించారు. మండలంలోని పటేలుగూడెంను ఆయన శుక్రవారం సందర్శించి అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడూ బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలను చేపట్టాలన్నారు. వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ శ్రీధర్, ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, ఎంపీవో రఘురామకృష్ణ, వైద్యాధికారి భాస్కర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్ప, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు తదితలు పాల్గొన్నారు.

ఇసుకాసురులపై కేసులు నమోదు చేయాలి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 13 : మండలంలోని పోచన్నపేట వాగు నుంచి ప్రతి రోజు అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై పోలీసులు, రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేయాలని గ్రామానికి చెందిన ఇంజ మనోహర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఆయన శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్రమ ఇసుక తీసుకెళ్తున్న వాహనాలను సీజ్ చేయాలని కోరారు

టీపీటీఎఫ్ మండల కమిటీల ఎన్నిక

రామగుండం కనుకయ్య, బత్తుల శ్రీనివాస్

కొండ శ్రీనివాస్, మనుక సంపత్

నర్మెట/తరిగొప్పుల, సెప్టెంబర్ 13: టీపీటీఎఫ్ మండల కమిలను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్మెట మండల అధ్యక్షుడిగా రామగుండం కనుకయ్య, ప్రధాన కార్యదర్శిగా బత్తుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కందుల నరహరి, మాడూరి అంబదాస్, మిర్యాల మంజుల, కార్యదర్శులుగా మోసిన్, శ్యాముల్ ఆనంద్, బుక్కరాజు రాజ్యలక్ష్మి, రాచర్ల మాదవి, ఆడిట్ కమిటీ సభ్యులుగా తోట రాజు, దూడల రమేశ్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా తరిగొప్పుల మండల అధ్యక్షుడిగా కొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మనుక సంపత్, ఉపాధ్యక్షులుగా వస్కులా జయేందర్, ఎండీ ఖాదర్‌పాషా, గూడ నాగరాణి, కార్యదర్శులుగా బైరి సరిత, మంద దయాకర్‌బాబు, పూర్మ ఎల్లయ్యను ఎన్నుకున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 13 : మండలంలోని తిమ్మంపేటకు చెందిన మంద యాదగిరి(45) పురుగుల మందు తాగి ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై బానోత్ రామ్ చరణ్ తెలిపారు. యాదగిరి కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 11న గ్రామ శివారులోని తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడన్నారు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రతి పంచాయతీ ఉద్యోగికి బీమా చేయించాలి

బచ్చన్నపేట, సెప్టెంబర్13 : గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న మల్టీ పర్పస్ ఉద్యోగులకు విధిగా బీమా చేయించాలని ఎంపీడీవో మల్లికార్జున్ సూచించారు. వారు మరణిస్తే వారి కుటుంబాలకు ఎంతో భరోసా కలుగుతుందన్నారు. అందులో బాగంగానే శుక్రవారం బండనాగారం, తమ్మడపల్లిలో పంచాయతీ కార్యదర్శులు భరత్, సౌజన్యలు సిబ్బందికి బీమా చేయించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మండల విద్యార్థులు

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 13 : మండలంలోని విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు శుక్రవారం తెలిపారు. కూనూరు ఉన్నత పాఠశాలకు చెందిన పూజశ్రీ, రిషిత, అక్షయ, అభినయ రెడ్డిలు సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఫర్వేజ్, పీఈటీ ఆకుల కుమార్ తెలిపారు. జఫర్‌గఢ్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు కళ్యాణి, సనా సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వరలక్ష్మి, పీఈటీ అనిత తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు

బచ్చన్నపేట, సెప్టెంబర్ 13: బచ్చన్నపేట తహసీల్దార్‌గా మహిపాల్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నర్మెటలో పని చేసిన ఆయన బదిలీపై బచ్చన్నపేటకు వచ్చారు. ఈ సందర్భంగా డీటీ ఫణికిశోర్, ఆర్ఐ మున్వర్, శ్రీనివాసారావు, సిబ్బంది యాకన్న, శ్రీనివాస్ తహసీల్దార్‌కు శుభా కాంక్షలు తెలిపారు. అదేవిధంగా నర్మెట మండల నూతన తహసీల్దార్‌గా కేవీ రామానుజ చారి బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఈయన ప్రమోషన్‌పై నర్మెటకు వచ్చా రు.

అర్హులందరికీ రుణమాఫీ: డీఏవో

బచ్చన్నపేట, సెప్టెంబర్ 13: అర్హులైన రైతుందరికి రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జనగామ డీఏవో రామారావునాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాయలంలో రైతు నుంచి రుణమాఫీ కోసం అన్‌లైన్ చేసేందుకు దరఖాస్తులను డీఏవో స్వీకరించారు. ఆయన వెంట విద్యాకర్‌రెడ్డి, ఏఈవో రాజు, జయరాజ్, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE



★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936

NTW-326316

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

జనగామ, నర్మెట, బచ్చన్నపేట, లింగాలఘనపురం పోలీస్ స్టేషన్లలో అరెస్టయిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు

ఎక్కడికక్కడే అరెస్టులు

- కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిని నిరసిస్తూ ఆందోళన చేసిన హరీశ్‌రావు గృహ నిర్బంధం
- అక్రమ అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన
- హైదరాబాద్‌కు పార్టీ శ్రేణులు వెళ్లకుండా ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు
- కాంగ్రెస్ గూండాగిరీకి ప్రజలే బుద్ధి చెబుతారన్న గులాబీ శ్రేణులు

జనగా జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులను శుక్రవారం పోలీసులు ఎక్కడికక్కడే ముందస్తు అరెస్ట్ చేశారు. కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గూండాల దాడిని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా గులాబీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో ముఖ్య నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌కు వెళ్లకుండా అడ్డుకున్నారు.

రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌లో..

జనగామ, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడాన్ని ఖండించిన బీఆర్ఎస్ పట్టణ ముఖ్య నాయకులను జనగామ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని అన్నారు. సర్కారు నియంత ధోరణిని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షు డు తాళ్ల సురేశ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మసిఉర్ రెహమాన్, పట్టణ యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ సలీం, చెన్నూరు నవీన్‌బాబు, పెద్ది రత్నాకర్‌రెడ్డి, బైరగోని రాజకుమార్ తదితరులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. సొంత పూచీకత్తుపై వదిలేశారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

దేవరుప్పుల/పాలకుర్తి రూరల్/బచ్చన్నపేట/తరిగొప్పుల/స్టేష న్‌ఘన్‌పూర్/చిల్పూర్/జఫర్‌గఢ్/రఘునాథపల్లి/లింగాలఘనపురం/నర్మెట: దేవరుప్పుల మండలంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ సర్పంచ్‌లు బానోత్ గేమానాయక్, వర్రె మధు, జాటోత్ ఆనంద్, గండిపల్లి యాకయ్య, బస్వ రమేశ్, భూకాయ మంజ్యా, శీల తిరుమలేశ్, లకావత్ బాపూజీ, వీరాచారి, వాంకుడోత్ దేవానాయక్, యూత్ నాయకులు గుండె రమేశ్ యాకూబ్ పాషా, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పందెనబోయిన మధు ముదిరాజ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పాలకుర్తి మండలంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, నాయకులు కమ్మగాని నాగన్న, జోగు గోపీ, సాయి, ఎండీ వహిద్, వీరమనేని తిమ్మారావు, ఎడవెల్లి కృష్ణ, లకావత్ వెంకట్, కమ్మగాని వెంకటేశ్, వెంకటేశ్వర్లును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బచ్చన్నపేట మండలంలో పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, నాయకులు పడిగెల కరుణాకర్‌రెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, గండమల్ల నరేందర్, షబ్బీర్, జావీద్, బోడిగం గోవర్ధన్‌రెడ్డి, వినోద్, సతీష్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. తరిగొప్పులలో మండల పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, సంజీవులు, సుదర్శన్, సత్తయ్య, పోశయ్య, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, విజయ్, మహిపాల్, రాజు, రవి, రవీంద్రచారీ, జైపాల్‌రెడ్డి, సారయ్య తదితరులు ఉన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో ఎస్సీ సెల్ మండల నాయకుడు కనకం గణే శ్, కుంభం కుమార్, మారపల్లి ప్రసాద్, గుర్రం ఏసుబాబు, గుండె మల్లేశ్, గాదే రాజు, మాజీ ఉపసర్పంచ్ గుర్రం శ్రీను అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. చిల్పూరులో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎడవల్లి కృష్ణారెడ్డి, మండల బీఆర్ఎస్ ఇన్‌చార్జి జనగామ యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు బత్తుల రాజన్ బాబు, రంగు హరీశ్, మాజీ సర్పంచ్ తోకల దివాకర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నారగోని రవిచంద్ర, కొండాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు గాలి ప్రవీణ్, క్రాంతి కుమార్‌లను ముందస్తు అరెస్టు చేశారు. జఫర్‌గఢ్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లెపాటి జయపాల్‌రెడ్డి, నాయకులు కడారి శంకర్, బేతెల్లి రాజిరెడ్డి, చిర్ర చందర్‌గౌడ్, అనుముల రాజయ్య, లక్ష్మణ్ ఉన్నారు. రఘునాథపల్లిలో అరెస్టయిన వారిలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు దుబ్బాక హరీశ్‌గౌడ్, నాయకులు బాలు, దుర్గాప్రసాద్, కుమార్, మహేందర్, రాకేశ్ ఉన్నారు. లింగాలఘనపురంలో బీఆర్ఎస్ నాయకులు ఏదు నూరి వీరన్న, కేమిడి యాదగిరి, బెజ్జం చంద్రయ్య, బోయిని శ్రీనివాస్, గట్టగల్ల శ్రీహరి, ఎడ్ల తిరుపతి ఉన్నారు. నర్మెట మండలంలో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, బా వండ్లపల్లి రాజు, బెడు దం సుధాకర్, బోయిని లింగం, గొడుగు రవి, గడపురం శశిరత్, ఆమెడపు కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

అరికెపూడి గాంధీ రాజకీయ బ్రోకర్

శేర్‌లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి రాజకీయ బ్రోకర్‌లా వ్యవహరిస్తూ రౌడీయిజానికి పాల్పడుతున్నాడని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి అన్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. అరికెపూడీ ఏ పార్టీలో ఉన్నాడో తేల్చిచెబితే ఎలాంటి సమస్య ఉండేది కాదన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికల్లో గెలిస్తే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు జోగు సోమనర్సయ్య, శీల తిరుమ లేశ్, తీగల సత్యనారాయణ, గేమానాయక్, దేవానాయక్, గుండె రమేశ్,బావ్‌సింగ్, శ్రీకాంత్, ఆనంద్, నరేశ్, ప్రశాంత్, చింత నరేందర్,చింత ప్రవీణ్, శేఖర్ ఉన్నారు.

తెలంగాణ అస్తిత్వానికి మరో పరీక్ష

– చింత రవి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి

దేవరుప్పుల, సెప్టెంబర్ 13: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడి తెలంగాణ అస్తిత్వంపై దాడిగా ప్రజలు భావిస్తున్నారు. తెలంగాణ ప్రజలు దేనికైతే ఉద్యమం చేసి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారో, రేవంత్‌రెడ్డి సర్కారులో అదే అస్తిత్వంపై మరోసారి దాడి జరిగింది. ఇకనైనా ఈ పరిస్థితిని చక్కబెట్టకపోతే తెలంగాణ ప్రజలు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సి వస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో వలసవాదుల పాలనలో ఇక్కడి ప్రజలు ఎదుర్కొన్న సవాళ్లను మరోమారు కౌశిక్‌రెడ్డి దాడి గుర్తుకు చేస్తోంది. ఒక్కసారి అన్ని పార్టీల్లో ఉన్న తెలంగాణ నాయకులు ఈ ఘటనపై ఆలోచించాలి. ఇలాంటివి పునరావృతం కాకుండా సీఎంతో సహ అధికారంలో ఉన్న తెలంగాణ నాయకులు బాధ్యత తీసుకోవాలి. అప్పుడే తెలంగాణ సాధనకు సార్థకత చేకూరుతుంది.

దేవరుప్పుల, స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గఢ్, పాలకుర్తి పోలీస్ స్టేషన్లలో నిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు

ప్రజా సమస్యలపై గళమెత్తిన ఏచూరి

- ఆయన మృతి దేశానికి, కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు
- నివాళులర్పించిన సీపీఎం నాయకులు

బచ్చన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్/బచ్చన్నపేట/పాలకుర్తి రూరల్/దేవరుప్పుల, సెప్టెంబర్ 13: ప్రజా సమస్యలపై గళమెత్తిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతా రాం ఏచూరి మృతి దేశానికి, కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బచ్చన్నపేటలో మండల కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్ అధ్యక్షతన ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా కమిటీ సభ్యుడు చుంచు విజేందర్ ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఏచూరి చురుకుగా వామపక్ష ఉద్యమాల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎదిగారన్నారు. కార్యక్రమంలో బాలనారాయణ, రవీందర్‌రెడ్డి, ఆశోక్, బలరాములు, సుధాకర్, రాజవ్వ, సులోచన, ఈదమ్మ, నవనీత, శైలజ, అంజమ్మ, పోశమ్మ, పాకాల కవిత, సులోచన, శ్రీలత, లక్ష్మి, మమత, నిర్మల పాల్గొన్నారు. పాలకుర్తిలోని చాకలి ఐలమ్మ చౌరస్తాలో సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమ న్న, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల సారయ్య శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సీపీ ఎం నాయకులు సోమ సత్యం, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, పనికెర రాజు, రవి, వేల్పుల కొంరయ్య, సోమయ్య, శాంత, రేణుక ఉన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో ని ఇప్పగూడెం గ్రామంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఆధ్వర్యంలో ఏచూరి సంతా ప సభను నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, ఇప్పగూడం గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, చిలుముల్ల భాస్కర్, సిద్దుల సుదర్శన్, పొలాసు పరమేశ్, శాఖ కార్యదర్శులు వంగపండ్ల సోమ య్య, తోడెంగల ఐలయ్య, పొలాసు కిష్టయ్య, పొగాకు యాదగిరి, చట్ల రాజు, అనిల్, ప్రజా సంఘాల నాయకులు కర్ణాకర్, శ్రీకాంత్, సంపత్, రవి పాల్గొన్నారు. దేవరుప్పులలోని నీర్మాల కాచం కృష్ణమూర్తి స్తూపం వద్ద సీతారాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జనగామ జిల్లా కార్య దర్శివర్గ సభ్యుడు సింగారపు రమేశ్, పార్టీ శ్రేణులు ఇంటి వెంకట్‌రెడ్డి, పయ్యావుల భిక్షపతి, కాసర్ల మాధవరెడ్డి, యాదిరెడ్డి, వడ్లకొండ చిన అంజయ్య, ఎండీ మహబూబ్ అలీ, సింగారపు అయోధ్య ఉన్నారు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

రఘునాథపల్లి: ఎస్ఎఫ్ఐ అఖిలభారత మాజీ అధ్యక్షుడు సీతారాం ఏచూరి మరణం విద్యార్థి లోకానికి తీర ని లోటని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్ది మా డల్ స్కూల్‌లో కళాశాల విద్యార్థులతో కలిసి సీతా రాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు గద్ద అనిల్, గొడుగు రమేశ్, ముప్పిడి సాంబరాజు, కొలిపాక అరుణ్ రమ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మృతిపై కడియం సంతాపం

వామపక్ష యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపై స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యసభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా సుమారు నాలుగు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించి ప్రజల పక్షాన పోరాడిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అని పేర్కొన్నారు. వారి పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, ఆయనకు టుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జీపీ నిధుల దుర్వినియోగంపై విచారణ

జనగామ రూరల్, సెప్టెంబర్13: పసరమడ్లలో గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం జరిగిందని పంచాయతీ రాజ్ శాఖమంత్రి సీతక్కకు కొందరు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం డీఎల్‌పీవో వెంకట్‌రెడ్డి అధికారులు, మాజీ సర్పంచ్, ఫిర్యాదుదారులతో కలిసి విచారణ చేపట్టారు. గతంలో ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకొని పూర్తి స్థాయి విచారణ చేసి కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రఫుల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

తరిగొప్పుల/బచ్చన్నపేట, సెప్టెంబర్ 13 : తరిగొప్పుల మండలంలోని పలు గ్రామాల్లో తహసీల్దార్ నాగాచారి 20 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, ఆయా పార్టీల నేతలు, ఆర్ఐ రవీందర్, మంజుల పాల్గొన్నారు. అదేవిధంగా బచ్చన్నపేట తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మహి పాల్‌రెడ్డి ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 107 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణ చందర్ అందించారు. ఆర్ఐ మున్వర్, శ్రీనివాసారావు, సిబ్బంది యాకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 13 : వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి డా. వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్సీ కాలనీలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.వీరాంజనేయులు మాట్లాడుతూ క్యాంపులో 179 మందికి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడంతోపాటు 63 మందికి రక్త పరీక్షల నిమిత్తం రక్త నమూనాను సేకరించి జనగామలోని టీ హబ్‌కు పంపించినట్లు ఆయన తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. సుధీర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంధ్యారాణి, జనార్దన్, సంధ్య, జునైద్, ఎస్‌యూవో శేషయ్య, ఎల్‌టి సృజన, ఫార్మాసిస్ట్ శివరాం, ఏఎన్‌ఎంలు ప్రేమలత, స్వప్న, బేబీ, భవాని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంప్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

విద్యార్థి మృతితో ఉప్పుగల్లులో విషాదం

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 13 : మండలంలోని ఉప్పుగల్లుకు చెందిన విద్యార్థి కొడారి రాజ్‌కుమార్(16) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొడారి రాజు, రమ దంపతలకు ఇద్దరు కొడుకులున్నారు. పెద్ద కొడుకు రాజ్‌కుమార్ స్టేషన్ ఘణపూర్‌లోని సెంట్ థామస్ స్కూల్లో హాస్టల్‌లో చేర్పించగా 10వ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం చిల్పూరు మండలం వంగాలపల్లి రేల్వే గేటు వద్ద రైలు కిందపడి రాజ్ కుమార్ మృతి చెందినట్లు తెలియడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకుని పెద్ద ఎత్తున రోదించారు. గతేడాది ఉప్పుగల్లుకు చెందిన మాజీ వైస్ ఎంపీపీ కొడారి కనుకయ్య కుమారుడు లోకేష్ రైలు కింద పడి మృతి చెందిన ఘటన మరవక ముందే అదే కమ్యూనిటీకి చెందిన విద్యార్థి మృతి తో గ్రామంలో విషాదం అలుముకుంది.

మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందాం: కడియం

జఫర్‌గఢ్‌లో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 13: జఫర్‌గఢ్ మండలాన్ని అన్ని రకా లుగా అభివృద్ధి చేసుకొని నియోజకవర్గంలో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుకుందామని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే మండలంలో బ్యాంక్ అఫ్ బరోడా బ్రాంచ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలంలో ని పెద్ద చెరువును రిజర్వాయర్ చేయాలని, కట్ట మరమ్మతు చేయాలని, దానికోసం ఇప్పటికే 6కోట్ల నిధులను మంజూరు చేసినట్లు వివరించారు. మండల కేంద్రంలోని హన్మకొండ దర్వాజ నుండి ఓబులాపూర్ క్రాస్ వరకు నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని వెల్లడించారు. మండల కేంద్రంలో ఇంటర్నల్ సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నష్కల్ నుంచి పాలకుర్తి కి వెళ్లే కాల్వల ద్వారా ప్రతీ ఎకరాకు గోదావరి జలాలు అందిస్తానని అన్నారు. మండలాన్ని వరంగల్ జిల్లాలో కలపాలనే డిమాండ్ ఉందని , రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ విభజన ప్రక్రియ చేపడితే మండలాన్ని వరంగల్ జిల్లాలో కలిపేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దేవాలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మంచాల ఎల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మా జీ ఎంపీపీ మనోజ్ రెడ్డి, సుదర్శన్, మాజీ జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు అన్నం బ్రహ్మ రెడ్డి, అన్నబోయిన భిక్షపతి, గుజ్జరి రాజు , మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులుచ కుల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మండలం లోని తిమ్మాపూర్ కు చెందిన కొడిమాల నాగయ్య ఇటీవల మృతి చెందగా, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శుక్రవారం బాధిత కటుంబ సభ్యులను వేర్వేరుగా పరామర్శించారు. ఈ సందర్భంగా నాగ య్యా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులున్నారు.